
# కష్ట్యస్యవశాస్త్రితత్

కె.వి.యస్.యస్.కె. మూర్తి




"కాయేన వాచా మన సేంద్రియైర్వా... నారాయణేతి సమర్పయామి." మార్తాండ శాస్త్రి సంధ్య వార్చటం పూర్తి చేశారు.

పార్వతమ్మ దేముడి గదిలోకి వచ్చింది. "పెదకాపు కబురు చేశారు!" అంది.

శాస్త్రిగారు పైకి లేచారు. జింక చర్మాన్ని లుంగచుడుతూ భార్యవైపు చూశారు. "ఎందుకట?" అన్నారు.

"ఏమో! అర్జంటు పనట!"

"వస్తున్నానని చెప్పు!" అంటూ తులసికోట దగ్గరకు వెళ్ళారు శాస్త్రిగారు.

పార్వతమ్మ బయటకు వెళ్ళి పెదకాపు పనివాడితో "వస్తున్నారు, నువ్వెళ్ళు" అని చెప్పి వంటింట్లోకి వెళ్ళిపోయింది.

శాస్త్రిగారు పట్టుపంచ విప్పి మామూలు పంచ కట్టుకున్నారు. వత్తుగా పెరిగిన పొడవాటి పిలకను ఒకసారి దులిపి ముడి వేసుకున్నారు.

పార్వతమ్మ కాఫీ గ్లాసు అందించింది.

శాస్త్రిగారు గ్లాసందుకుని "చిన్నదానికి ఏదో సంబంధం ఉందన్నారు. మాట్లాడి వస్తాను. ఆ పొడగట్లపల్లి వాళ్ళనుంచి కబురొస్తే పెద్దాడిని వెళ్ళమను" అన్నారు.

పార్వతమ్మ—ఏదో చెప్పాలన్నట్లు భర్తవైపు చూసింది.

వారి నలభై సంవత్సరాల దాంపత్యంలో పార్వతమ్మ సాధారణంగా ఏదీ అడగలేదు. ఏదైనా 'అడగాలంటే—ఇదుగో—ఇలానే నిలబడుతుంది. భార్య తనని ఏం అడగబోతోందో శాస్త్రిగారికి తెలుసు. ఆమె అడగబోయేదానికి తన దగ్గర సమాధానం ఉంటే "ఊఁ ఏమిటి?" అంటారు. సమాధానం లేకపోతే "ఏం? అలా నిలబడిపోయావు?" అంటారు. ఆయన ప్రశ్ననుబట్టి తను అడగవలసింది అడగటమో. లేకపోతే మాట్లాడకుండా ఉండిపోవటమో చేస్తుంది పార్వతమ్మ.

సాధారణంగా శాస్త్రిగారు ఒక నిర్ణయం తీసుకుంటే దాన్ని మార్చటం ఆ బ్రహ్మ తరం కూడా కాదు. అందులోనూ ఆయన తీసుకునే నిర్ణయాలు చాలా చక్కగా ఉంటాయి. అవి ఎవర్నీ నొప్పించవు. అవసరమైతే నిర్ణయం తీసుకునే ముందే ఆయన అందరి సలహాలు తీసుకుంటారు. అందుకే ఆయన నిర్ణయాలు ఇప్పటివరకూ సత్ఫలితాలనే ఇచ్చాయి. 'ఇకమీదట కూడా ఇస్తాయి' అనే నమ్మకం శాస్త్రిగారికి ఉంది.

అందుకే ఆయన మాట శిలాశాసనం ఎదురులేనిది.

కానీ, ఈసారి పరిస్థితి వేరు.

శాస్త్రిగారి ఇద్దరి కొడుకుల్లో పెద్దవాడు శంకరం.

ఆ ఊరి సాంస్కృట్ కాలేజీలో సంస్కృత పండితుడు. తండ్రితో సమానంగా వేదం చెప్పగలవాడు. స్మార్తం పూర్తిగా చెప్పుకున్నాడు.

రెండోవాడు ప్రహ్లాదం.

జిల్లా పరిషత్ హైస్కూల్లో గ్రేడ్ వన్ తెలుగు పండితుడు—అన్నగారంత ఉద్దండుడు కాకపోయినా నాలుగు పనసలు ఇంపుగానే చెప్పగలడు. స్మార్తం మాత్రం పూర్తిగ చెప్పుకున్నాడు.

ఇద్దరు కూతుళ్ళు.

పెద్దకూతురికి పెళ్ళయింది—అల్లుడు సత్యనారాయణ మూర్తి పురోహితుడు.

ఇప్పుడు రెండో కూతురు కాత్యాయనికి పెళ్ళి

చూపులవుతున్నాయి. ఇక్కడే వచ్చింది అసలు తంటా.

శాస్త్రిగారు ఒకవైపూ—మిగిలిన కుటుంబ సభ్యులందరూ మరోవైపు.

ఈసారి ఇంట్లో వాళ్ళ మాటకు పూర్తి గౌరవం ఇవ్వదలిచారు శాస్త్రిగారు.

ఆ మాటకొస్తే ఇంట్లో వాళ్ళ మాటను ఆయన ఎప్పుడూ కాదనరు. కానీ, ఎవరూ ఇంతవరకూ ఆయన ముందు 'పడి మాట్లాడి ఎరగరు.

"ఊఁ ఏమిటి?" అన్నారు శాస్త్రిగారు.

పార్వతమ్మ తటపటాయించింది. అడుగుదామనే వచ్చింది గాని తీరా అడగమనేసరికి ఆమెకు మాటలు రావటం లేదు. భర్త తన కా అవకాశం ఇస్తాడని ఊహించలేదు. ఇప్పుడు గనక మాట్లాడకుండా ఊరుకుంటే మళ్ళీ అవకాశం దొరకదు. అందుకే మనసు దిటవు చేసుకుంది. లేని ధైర్యం తెచ్చుకుంది.

"ఏమండీ! చిన్నదాని విషయంలో మాత్రం మీ పద్ధతి మార్చుకోవాలి." గడగడా పాఠం. అప్పచెప్పినట్లు చెప్పేసింది.

రాత్రి నుంచి రిహార్సలు వేయించి, బతిమాలి, బామాలి, అలిగి, మురిపించి తల్లిచేత కొడుకు లిద్దరూ ఆ డైలాగ్ బట్టీ పట్టించారు.

భార్యను నవ్వుతూ చూశారు శాస్త్రిగారు. "పిల్ల లేమిటంటున్నారు?" అడిగారు.

"ఈ మాట వాళ్ళు చెప్పమన్నదే!"

గుమ్మం బయట నిలబడి తల్లితండ్రుల మాటలను వింటున్న పిల్లలు ఉలిక్కిపడ్డారు. కాత్యాయని కయితే పై ప్రాణాలు పైనే పోయాయి.

రెండు రోజుల నుంచి తన పెళ్ళి గురించి ఇంట్లో రేగిన సంచలనాన్ని గమనించి కూడా నిమ్మకు నీరెత్తినట్టు ఉండిపోయింది కాత్యాయని.

పంచెలూ, పిలకలూ, నుదుటి విభూతి రేఖలూ, చెవులకు పోగులూ, దర్భముడి ఉంగరాలూ—వి సిగిపోయింది కాత్యాయని.

ఈ గెటప్ సినిమాలలోనూ, నవలలోనూ, చూడటానికీ, చదవటానికీ బాగానే ఉంటుంది గానీ, నిజ జీవితంలో అనుభవించటం చాలా కష్టం. కాత్యాయని ఒక పురోహితుణ్ణి తన భర్తగా ఊహించలేకపోతోంది. తనతో చదువుకున్న చాలామంది అమ్మాయిలకు పెళ్ళిళ్ళు అయ్యాయి. అందరికీ ఎంచక్కా పాంటూ, షర్టూ వేసుకునే మొగుళ్ళే. తనకు లభించబోయే పంచా, పిలకా మొగుడిని తలుచుకుంటే కాత్యాయనికి ఏడుపు ముంచుకు వచ్చేస్తోంది.

తండ్రి తనకోసం సంబంధాలు చూడటం మొదలు పెట్టేటప్పటికి, కాత్యాయనికి ఒకవైపు సంతోషంగా ఉన్నా, మరోవైపు రాబోయే మొగుడూ పంఛా, పిలకా—అతనితో సినిమాకి వెళ్ళటం—హాల్లో అందరూ తనని చూసి నవ్వటం...తల్చుకుంటూంటే గుండె గుభేలు మంటోంది.

దానికి సాయం మొన్న సాయంత్రం గణపతిశాస్త్రి పొడగట్లపల్లి నుంచి ఒక సంబంధం తెచ్చాడు.

కుర్రాడు దబ్బపండులా మిసమిసలాడుతూ, బూరెల్లాంటి బుగ్గలతో గుండ్రంగా బొద్దుగా, ముద్దుగా బాగానే ఉన్నాడు. ఎనభై పన్నాలనీ చెప్పుకున్నాట్ట. పండిత సభల్లో సన్మానాలు కూడా పొందేట్ట. టెన్తుక్లాసు కూడా అయిందనిపించాట్ట. అందుకు ఇంగ్లీషు కూడా ఫరవాలేదట.

వీటన్నిటికన్నా మార్తాండ శాస్త్రిగారికి నచ్చినదీ, ఆయన మెచ్చినదీ కుర్రాడిమీదున్న పిలక.

అదుగో అదే కాత్యాయని కళ్ళలో నీళ్ళు తెప్పించింది.

తండ్రిని ఎదిరించే ధైర్యం లేకా, ఎదిరించినా ఫలితం లేదని తెలియటంవల్లా—లలాట లిఖితే—అని ఊరుకుండిపోయింది కాత్యాయని.

కానీ, కాత్యాయనితో పాటు ఇంట్లో వాళ్ళందరూ పిలకను బాయ్‌కాట్ చేశారు.

దాంతో కాత్యాయని హాయిగా ఊపిరి పీల్చింది.

"అయితే, మీకు ఆ పొడగట్లపల్లి సంబంధం నచ్చలేదన్న మాట!" అన్నారు శాస్త్రిగారు.

"అవునండీ, మనకీ సరదాలు ఉంటాయి కదా! ఇంటి మొత్తానికి పాంటూ, షర్టూ లేదు. ఈసారయినా మంచి ఉద్యోగస్థుణ్ణి చూసి పెళ్ళి చేద్దాం. నా మాట కాదనకండి."

"ఏం! మన వాళ్ళందరూ ఉద్యోగస్థులేగా!"

"అయితే మాత్రం మీరు ఉద్యోగంతో పాటు పౌరోహిత్యాన్నీ ముడి పెడతారాయె!"


మార్తాండ శాస్త్రిగారు గంభీరంగా మారిపోయారు. ఒక్కసారి భార్యను చూశారు.

"నేను భరతమాత బిడ్డనే. పరమ గాంధేయవాదిని. నేను సాంప్రదాయం అంటే పడిచస్తానని కాదూ మీ బాధ! అవునే. కాని, నేను సాంప్రదాయం అంటే ఎందుకలా పడి చస్తానో మీకు అర్థమయితే బావుణ్ణు. నువ్వు చెప్పినట్లు అల్లుడు ఏ విశాఖలోనో, విజయవాడలోనో ఉద్యోగస్థుడనుకో—జీతం ఎంత ఇస్తారు? ఎంత జీతం తెచ్చుకునేవాణ్ణి మనం అల్లుడుగా చేసుకోగలం? ఆ వచ్చే జీతంతో సంసారం హాయిగా గడుస్తుందా? అందుకే వేణ్ణీళ్ళకు చన్నీళ్ళు—ఉద్యోగంతో పాటు ఖాళీ సమయాల్లో కుల వృత్తిని కూడా చేస్తూ ఉంటే బావుంటుంది. ఆర్థికంగా కొంచెం నిలదొక్కుకోవచ్చు. మనం కులవృత్తిని ఆదరించటంవల్ల—అన్నమో రామచంద్రా—అంటూ అరుస్తూ దారిద్రపురేఖకు అట్టడుగున మగ్గిపోయే జనానికి చేయూత నివ్వొచ్చు.

ఇక సాంప్రదాయం విషయం. లాయరున్నాడనుకో తెల్లబట్టలు—నల్లగౌను.

అలానే పోలీసు కాకీ బట్టలు—

వాళ్ళు వాటిని అసహ్యించుకుంటున్నారా?




జనం కోసం శాంతి జగం కోసం తన రక్తాన్ని తర్పణ చేసిన శాంతి దూత - క్రాంతి ధాత కోటి కోట్ల గుండెల్లో దేముడై వెలసి వెలుగుతున్న కాంతి ప్రదాత

అలా నేను చేసే వృత్తికి పిలకా, పంచా కావాలి. నాకు సాంప్రదాయం కంటే సంసారం గడవటమే ముఖ్యం. నా వృత్తిని నా కొడుక్కి నేర్పితే వాడి చదువుసంధ్యలయినాక ఉద్యోగం గురించి పరుగులు పెట్టవలసిన అవసరం లేదు. ఒకరి అడుగులకు మడుగులొత్తవలసిన అవసరం అంతకన్నా ఉండదు. నా దంటూ నాకు ఒక వృత్తి—చేతిలో పని లేకపోతే రేపు నేను మరొకరిమీద ఆధారపడి ఉండాలి. పౌరోహిత్యం కాకపోతే కుమ్మరం చెయ్యి, కమ్మరం చెయ్యి, నాకు వచ్చింది పౌరోహిత్యం కాబట్టి నేను నా కొడుకులకు నేర్పగలిగిందీ, వాళ్ళ కొడుకులను నేర్చుకోమనేదీ అదే" అంటూ కండువా తీసుకుని భుజంమీద వేసుకున్నారు మర్తాండ శాస్త్రిగారు. బయటకు వచ్చారు.

బయట నిలబడిన చిన్న కొడుకును చూసి "ఒరేయ్ ప్రహ్లాదా! వెళ్ళి ఆ గణపతిశాస్త్రితో పొడగట్లపల్లి సంబంధం మానుకున్నామని చెప్పు" అని పెదకాపు ఇంటికి బయలుదేరారు శాస్త్రిగారు.

** ** **

లోపలకు వస్తున్న మర్తాండ శాస్త్రిని సాదరంగా ఆహ్వానించాడు కామరాజు.

హాలులో ఉన్న కుర్చీ చూపించి "కూర్చోండి!" అన్నాడు.

శాస్త్రిగారు కుర్చీలో కూర్చున్నారు.

కామరాజు జేబులోంచి పుగాకు తీసి చుట్ట చుట్టుకోవటంలో మునిగిపోయాడు. లోపలనుండి కామరాజు కూతురు గ్లాసుతో మజ్జిగ తీసుకు వచ్చి ఇచ్చింది.

గ్లాసందుకుని ఆమెను ఆప్యాయంగా చూశారు శాస్త్రిగారు.

"ఎప్పు డొచ్చావమ్మా? ఒక్కత్తివే వచ్చావా? అతను కూడా వచ్చాడా?" అడిగారు.

"నిన్న రాత్రి వచ్చాం శాస్త్రిగారూ! ఆయన ఉదయమే వెళ్ళిపోయారు" అంది ఆమె.

శాస్త్రిగారు మజ్జిగ తాగి గ్లాసు ఆమెకు అందించారు.

ఆమె గ్లాసందుకుంది. "కాత్యాయని ఎలా ఉంది?" అడిగింది.

ఆమె కాత్యాయనితో కలిసి చదువుకుంది. ఇద్దరికీ ఒకళ్ళంటే ఒకళ్ళకి తగని ఇది. రెండు నెలల క్రితమే ఆమెకు పెళ్ళయింది.

"బాగానే ఉందమ్మా!" అన్నారు శాస్త్రిగారు.

"సాయంత్రం ఇంటికి వస్తానులెండి" అంటూ లోపలకు వెళ్ళిపోయింది ఆమె.

శాస్త్రిగారు తుండుతో పెదాలు తుడుచుకుని కామరాజు వైపు చూశారు.

కామరాజు చుట్ట వెలిగించాడు. శాస్త్రిగారిని చూశాడు.

"ఎందుకో కబురు పెట్టారు?" అన్నారు శాస్త్రిగారు.

"అవును. రెండు పనులున్నాయి."

"సెలవివ్వండి."

"మీ అమ్మాయి పెళ్ళి సంబంధం ఎంతవరకూ వచ్చింది?"

శాస్త్రిగారు రెండు క్షణాలు తటపటాయించారు. "ఇంట్లో చిన్న అభిప్రాయభేదం వచ్చింది. పాంటూ, షర్టూ వేసుకునే కుర్రాడు కావాలట" అన్నాడు.

"మంచిమాట చెప్పారు. అవును శాస్త్రిగారూ! మీరు మారాలి. కాత్యాయని విషయంలో మాత్రం కాదనకండి. ఆ పిల్ల మనస్తత్వం నాకు బాగా తెలుసు" అన్నాడు కామరాజు.

"నేను మారాల్సింది ఏమీ లేదు రాజుగారు. మారిపోయే ఉన్నాను. మీరంతా అంతగా చెబుతుంటే కాదంటానా!" అన్నారు శాస్త్రి.

"మరయితే మీ ఎరుకలో ఏమయినా సంబంధం ఉందా?"

"లేదు. గణపతి శాస్త్రితో చెబుతాను."

"ఎవరు, ఆ గణపతి పూజ కూడా సరిగా చేయించలేని గణపతి శాస్త్రితోనా? అలాంటి వాడివల్లే మీ బ్రాహ్మల పరువు పోతోంది. నిప్పులాంటి మీ వంశంలో తులసివనంలో గంజాయి మొక్కలా దాపరించాడు అతడు. మీరేమో బంధుత్వం చంపుకోలేక అతణ్ణి చేరదీస్తారు. మీ కాత్యాయని విషయంలో గణపతిశాస్త్రి తల దూర్చటం నాకు నచ్చలేదు."

"మరేం చేస్తాం చెప్పండి! ఎవరిమీదో ఒకరిమీద ఆధారపడాలి కదా?"

"ఆ అవసరం మీకు లేదు! కాత్యాయనికి మీరు పొడగట్లపల్లి సంబంధం తెచ్చారు కదా! దాంతో ఆ పిల్ల బెదిరిపోయింది. తన బాధను చెప్పుకుంటూ మా పాపకు ఉత్తరం రాసింది. వెంటనే అది అల్లుడిని తీసుకు చక్కా వచ్చింది" అన్నాడు కామరాజు.

శాస్త్రిగారు అతను చెప్పింది విచిత్రంగా వింటున్నాడు. 'ఎందుకు? ఏమిటి?' అని అడగకుండా కూర్చున్నాడు.

"మా అల్లుడితో పాటే సూర్యం అని—మంచి కుర్రాడే—సాంప్రదాయకమైన కుటుంబం—బాంక్‌లో పని చేస్తున్నాడు. మీకు ఇష్టమయితే చూద్దాం" అన్నాడు కామరాజు.

"బావగారు ఏం చేస్తున్నారు?"

"రాజమండ్రిలో పౌరోహిత్యం చేసేవారు. ప్రస్తుతం ఖాళీ. కుర్రాడికి మంత్రాలూ రాకపోయినా మంచివాడే."

"ఎంతలో ఉన్నారు?"

"అదంతా నాకు వదిలెయ్యండి. మీరు ఊం అనండి చాలు. ఖర్చంతా నాదే. పెళ్ళి ఘనంగా చేద్దాం" అన్నాడు కామరాజు.

శాస్త్రిగారు రెండు చేతులూ జోడించారు. కామరాజుగారి ఆప్యాయతకు ఆయన కళ్ళు తడిశాయి.

"తమరి ఇష్టప్రకారమే కానివ్వండి."

తన మాటకు విలువ ఇచ్చినందుకు పొంగిపోయాడు కామరాజు.

ఒక్క నిముషం మౌనంగా ఉండి "మరో విషయం" అన్నాడు.

"చెప్పండి" అన్నారు శాస్త్రిగారు.

"వచ్చే కార్తీకంలో లక్షపత్రి పూజ కొంచెం ఘనంగా చేద్దామని..."

"ఇప్పటినుంచీ తొందర ఎందుకండీ?"

"అదే మీకు చెప్పబోయేది. ఈసారి మనవాడికి కేబినెట్లో స్థానం దొరికింది. మా బావమరిది జిల్లా పరిషత్ ఛైర్మన్‌షిప్‌కు ప్రయత్నం చేస్తున్నాడు. పరిషత్ ఎలక్షన్లలో మా వాడికి అనుకూల వాతావరణం సృష్టించాలి. అందుకు రెండు వర్గాలుగా చీలిపోయిన మాబాళ్ళని లక్షపత్రి పూజ పేరుతో ఒకటి చెయ్యాలనుకుంటున్నాను. పెద్ద పెద్ద వాళ్ళని పూజకు పిలుస్తున్నాను. ఊరంతా పందిళ్ళు వేయిద్దాం. దేశమంతా కామరాజు పేరు

---

కాలం కథ

## దోపిడీ

—తెన్నేటి సుధ

"ఓహో! ఏమండీ పెళ్ళికూతురుగారూ, ఇటొచ్చారు?" సీత రాగానే పలకరింపుగా అంది రాధ.

"నీక్కూడా వెక్కిరింతగా ఉందే!

"అబ్బే! అది కాదే—నా పెళ్ళి కోసం కావలసిన డబ్బుకు నాన్న నానా తంటాలూ పడుతుంటే నేను సంతోషంగా ఎట్లా ఉండగలను? నిట్టూరుస్తూ సీత అంది

"ఇది నీ ఒక్కదాని సమస్యే అయినట్లు బాధపడతావేం? ఎక్కడ ఆడపిల్ల ఉందునో—అక్కడ ఈ బాధలన్నీ ఉండును" అంది నవ్వుతూ, వాతావరణం తేలిక చేసే ప్రయత్నంలో రాధ.

"అయినా ఎవరివరకు వాళ్ళకి ఎదురైనప్పుడు బాధ తప్పదు కదే! అసలు నీ దగ్గరకు వచ్చిన పని విషయమే మరిచిపోయాను చూడు. మా నాన్న నా పెళ్ళి ఖర్చుల కోసమని మ్యారేజీ లోన్, జి. పి. ఎఫ్. లోన్ల కోసం అప్లై చేశారు. ఆ లోన్ శాంక్షన్ చేయాలంటే ఆఫీసు ఉద్యోగస్తులే ఆఫీసరుగారికి 500 రూపాయలు లంచంగా ఇవ్వాలట..." అంది వివరంగా చెపుతూ సీత.

"ఎంత అన్యాయం!..."

"న్యాయమో, అన్యాయమో పరిస్థితి ఇది! మీ బాబాయిగారు హెడ్ ఆఫీసులో ఉన్నారు కదా! ఆయనేమన్నా సాయం చేయగలరేమో అని వచ్చానే నీ దగ్గరకు."

"తప్పకుండా అడుగుదాం" అంటూ రాధ సీతను తీసుకొని ఆఫీసుకు వెళ్ళింది. పరిచయాలయ్యాక విషయం వివరించింది రాధ.

"చూడమ్మా రాధా! సీత తండ్రి మా బ్రాంచి ఆఫీసులోనే పని చేస్తున్నారు.

కొంత ఇవ్వక తప్పదు..." అన్నాడు.

"అదేమిటి? అప్పు పద్ధతి ప్రకారం రావడానికి నువ్వు సాయం చేస్తావనుకుంటే నువ్విట్లా అనడం ఏం న్యాయం బాబాయ్?" రాధ చనువుగా, నిర్మొహమాటంగా అడిగింది.

"నేనేం చేయనమ్మా? లంచం తీసుకోవడమనే ఈ జాడ్యం చీడపురుగులా దాపురించి, సర్వసామాన్యమైపోయింది. అయినా తప్పదు. అది లేకపోతే పని జరగదు మరి! నావరకు నేను ఇంటికోసం లోన్ తీసుకున్నప్పుడు మా పై ఆఫీసరుకు ముడుపు చెల్లిస్తేగానీ ఫైలు మాట్లాడలేదు. ఈ కేసులో నే నూరికే సాయం చేశానన్నా ఎవరూ నమ్మరు.

ఓ పంద రూపాయలు ఇవ్వవలసిందేనమ్మా."

"ఈ అన్యాయాన్ని ప్రతిఘటించే వీల్లేదా బాబాయ్?" అంది రాధ బాధగా.

"లేదమ్మా! ఆ ప్రయత్నంలో నేను చాలాసార్లు దెబ్బ తిన్నాను. సీత పెళ్ళికి అడ్వాన్స్ పెళ్ళి ప్రెజెంటేషన్ ఇచ్చేస్తున్నా ననుకొని—ఆ డబ్బు నేనే సమర్పించుకుని లోన్ శాంక్షన్ చేయిస్తాను..." బాబాయి మాటలకు చెప్పవలసిన సమాధానమేమిటో అర్థం కాక సీత, రాధ—ఇద్దరూ మెల్లగా ఆఫీసు నుంచి బయటికి నడిచారు. *

మరుమోగిపోవాలి."

"అయ్యో! ఎంత మాట! తప్పకుండా చేద్దాం. నేనూ పిల్లలూ ఇవ్వాళ నుంచి ఈ పనిమీదే ఉంటాం" అన్నారు శాస్త్రిగారు కంగారు పడిపోతూ.

"శాస్త్రిగారూ! మరోలా అనుకోకండి. పూజ ఏమాత్రం అభాసయినా నేను భరించలేను. తట్టుకోలేను. నేను మరీ మరీ చెబుతున్నానని ఏమీ అనుకోకండి. మీకు వీల్లేకపోతే చెప్పండి. మా వియ్యంకుడి పురోహితులు కూడా గట్టివారేనట. ఆయనను రమ్మని పిలుస్తాను" అన్నాడు కామరాజు.

శాస్త్రిగారు బాధపడిపోయారు. "తమరికి నావల్ల ఎప్పుడయినా తప్పు జరిగిందా? తమకు ఏనాడయినా నావల్ల ఏ కార్యక్రమం అయినా అభాసయిందా? పోనీలెండి. ప్రభువులు నన్ను బాగానే అర్థం చేసుకున్నారు" అన్నారు.

కామరాజు చటుక్కున కుర్చీలోంచి లేచాడు. గబగబా శాస్త్రిగారి దగ్గరకు వచ్చి ఆయన చేతులు పట్టుకున్నాడు. "మీరు నన్ను అపార్థం చేసుకున్నట్లున్నారు. క్షంతవ్యుడిని. నా బాధ అలాంటిది. దీంట్లో మిమ్మల్ని కష్టపెట్టాలన్న ఉద్దేశం ఏమాత్రం లేదు. మన్నించండి" అన్నాడు.

శాస్త్రిగారు కరిగిపోయారు. "ఫరవాలేదు లెండి" అన్నారు.

కామరాజుకు కొంచెం ఊరట కలిగింది. "పోనీ మీకు సాయం చెయ్యటానికి ఆ పంతులుగారిని కూడా పిలవమంటారా?" అన్నాడు.

"అయ్యా! ఈ శరీరంలోని ప్రతి రక్తం బొట్టూ మీదే. దాంట్లో సందేహం లేదు. మా నరనరాల్లో విశ్వాసం జీర్ణించుకుపోయింది. నేనూ, నా పిల్లలూ ఎప్పటికీ మీ మేలు మరిచిపోలేము. మీరు మరెవర్నీ పిలవనవసరం లేదు. మా మీద నమ్మకం ఉంచి మీరు నిశ్చింతగా ఉండండి.

"మీమీద నాకా నమ్మకం ఉంది. సరే ఈ విషయం పక్కనుంచండి. పెద్దతన్ని పంపిస్తే ఒకసారి వాళ్ళని పిల్లని చూసుకుందుకు రమ్మని పిలుచుకు వస్తాడు."

"సరే ఈ రాత్రికే పంపుతాను. మరి నాకు సెల విప్పించండి. అవతల కరణంగారి ఇంట్లో సత్యనారాయణ వ్రతం, వెంకటేశ్వర దీపారాధనా ఉన్నాయి" అంటూ పైకి లేచారు శాస్త్రిగారు.

గుమ్మం దాకా శాస్త్రిగారిని దిగబెట్టి లోపలకు వచ్చారు కామరాజు.

** ** **

వైశాఖ శుద్ధ పంచమి—ఆదివారం.

మార్తాండ శాస్త్రిగారి ఇల్లు కళకళలాడిపోతోంది.

ఇంటిముందు పెద్ద కొబ్బరాకు పందిరి.

ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు.

అది ఆ ఇరంట్లో జరిగే ఆఖరి పెళ్ళి కావటంతో చాలా అట్టహాసంగా జరుగుతున్నాయి కాత్యాయని పెళ్ళి ఏర్పాట్లు.

కామరాజు ఇల్లు విడిది ఇచ్చారు.

పెళ్ళికొడుకు తండ్రి సుబ్బావధాని. పరమఛాందసుడు. నిప్పు కడిగి లోపలకు తెస్తాడు. పెళ్ళి శాస్త్రోక్తంగా జరగాలని ముందే చెప్పాడు.

ఆయన కోరినట్లే అన్నీ జరుగుతున్నాయి.

రాత్రి పదకొండూ ఇరవై నిముషాలకు పెళ్ళి.

ముహూర్తం దగ్గర పడుతున్న కొద్దీ మార్తాండ శాస్త్రిగారు తెగ కంగారుపడిపోతున్నారు.

ఆయన కంగారు చూసి కామరాజు నవ్వుకున్నాడు.

"ఏమండీ శాస్త్రిగారూ! మీ చేతులమీదుగా ఇన్ని పెళ్ళిళ్ళు జరిపించారు. మీ ఇంట్లో పెళ్ళికి ఇంత కంగారు పడిపోతున్నా రేమిటండీ!" చిన్న చురక విసిరాడు.

శాస్త్రిగారు సిగ్గుపడిపోయారు.

అవును. కామరాజు అడిగిన ప్రశ్నలో వాస్తవం ఉంది. ఆ ప్రశ్నకు ఆయన దగ్గర సమాధానం లేదు. ఎందుకో కాత్యాయని అత్తవారి ఇంటికి వెళ్ళిపోతోందంటే ఆయనకు చాలా బాధగా ఉంది. ఆ బాధవల్లే కంగారు కలుగుతోంది.

పెళ్ళి సజావుగానే జరిగిపోయింది.

సూర్యం చాలా మంచి కుర్రాడు.

ఈడూ, జోడూ బావుందన్నారు అందరూ.

పాంటూ, షర్టూ వేసుకునే కుర్రాడు అల్లుడయినందుకు మురిసిపోయింది పార్వతమ్మ.

శంకరం, ప్రహ్లాదం మరీ సంతోషపడిపోయారు.

కాత్యాయని అక్క మరిదిని ముచ్చటగా చూసింది.

కాత్యాయనికయితే ఇంకా నమ్మబుద్ధి కావటంలేదు. కలా? లేకపోతే వైష్ణవ మాయా? అన్నట్టుంది. తన అదృష్టాన్ని తలుచుకుని ఉబ్బితబ్బిబ్బైపోయింది. ఫ్రెండ్సు అందరికీ సూర్యాన్ని గర్వంగా పరిచయం చేసింది.

★

# వ్యాయామం-క్రీడలు

★

**కళాశాలల** విషయానికి వస్తే జిల్లా స్థాయి పాఠశాలల పోటీలలో ఉత్తమ క్రీడాకారులను దృష్టిలో పెట్టుకొని, వారు ఎస్.ఎస్.ఎల్.సి. ప్యాసు కాగానే కళాశాలల వ్యాయామాధ్యాపకులు పోటీ పడి కళాశాలల్లో స్థానం కలిగించేవారు. బీద విద్యార్థులు ఉన్నట్లయితే వారికి స్కాలర్‌షిప్ ఇప్పించేవారు. ప్రతి సంవత్సరం కళాశాలల విద్యా తరగతుల ప్రారంభంతో పాటు ఆయా క్రీడా జట్లను ఎంపిక చేసి తర్ఫీదు ప్రారంభించేవారు. క్రీడాకారులకు అనేక ప్రత్యేక సదుపాయాలను కూడా కలగచేసేవారు. ఆనాటి వ్యాయామాధ్యాపకులు స్వర్గీయ గురజాల వెంకట నరసింహారావు ప్రత్యేక శ్రద్ధ వహించేవారు.

వారు 1926వ సంవత్సరం నెల్లూరు వి.ఆర్. కళాశాలలో చదువుకునే రోజుల్లో ఫుట్‌బాలు ఆటలో మంచి పేరు సంపాదించారు. గుంటూరు ఏ.సి. కళాశాలలో చదివే రోజుల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయ ఫుట్‌బాలు జట్టుకు నాయకత్వం వహించారు. 1938 నుంచి గుంటూరు హిందూ కళాశాలలో వ్యాయామాధ్యాపకులుగా ప్రవేశించి వందలమంది ఆటగాళ్ళను వెలుగులోకి తెచ్చారు. ఆ పదవికి న్యాయం చేశారు. రోజూ విధిగా క్రీడా జట్ల ప్రావీణ్యాన్ని పరిశీలించేవారు. దక్షిణ భారతదేశంలో కళాశాల వాలీబాలు, బాస్కెట్‌బాలు జట్లకు తిరుగులేదనిపించారు. వీరు ఉన్నంత కాలం హిందూ కళాశాల క్రీడలతో కళకళలాడింది. సాయంత్రం నాలుగు గంటలనుంచి అన్ని క్రీడల పర్యవేక్షణ జరిపి, క్రీడాకారులకు కావలసినవన్నీ స్వయంగా జరిపించి వారితోనే ఇంటికి వెళ్ళేవారు. వారికి



శ్రీ జి.వి. నరసింహారావు

తగినట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ స్వర్గీయ వల్లభజ్యోసుల సుబ్బారావు ఎంతగానో ప్రోత్సాహం ఇచ్చారు. మద్రాసులో జరిగిన అనేక దక్షిణ ప్రాంత కళాశాల వాలీబాలు, బాస్కెట్‌బాలు పోటీలలో విజయవిహారం చేసింది హిందూ కళాశాల జట్లు. ప్రప్రథమంగా ఆ కళాశాల నుంచి శ్రీ బుచ్చి రామయ్య అఖిల భారత వాలీబాలు జట్టులో ఎన్నికై చైనా పర్యటన జరిపారు.

—ఏకా

మార్తాండ శాస్త్రిగారు మాత్రం "కుల వృత్తిని కాలదన్నాం. దీన్ని పర్యవసానం ఎలా ఉంటుందో"— అని చాలా బాధపడిపోయారు.

మనుగుడుపు లయ్యాయి.

చీరా, సారెలతోటి కాత్యాయనిని అత్తవారింటికి సాగనంపారు.

కాత్యాయనితో పాటు సత్యనారాయణ దంపతులూ, శంకరం దంపతులూ బయలుదేరారు.

దగ్గరుండి కాపురం పెట్టించి నాలుగు రోజులు కొత్త దంపతులతో గడిపి తిరిగి వచ్చేశారు.

కాత్యాయని సంసారం ఒడుదుడుకులు లేకుండా బాగానే గడిచిపోతోంది.

కాత్యాయని లేని లోటు శాస్త్రిగారి ఇంట్లో కొట్టొచ్చినట్లు కనబడుతోంది.

కాలం ఎటువంటి గాయాన్నయినా మాన్పగలదు.

మొదట్లో కాత్యాయనిని గురించి బెంగ పెట్టుకున్న శాస్త్రిగారు నెమ్మదిగా మామూలు మనిషి అయ్యారు. మంచి అల్లుడు దొరికినందుకు సంతోషపడ్డారు.

రోజులు గడుస్తున్నాయి.

కార్తీక మాసం వచ్చేసింది.

కామరాజు ఒక్కరోజు కూడా ఆ ఊళ్ళో ఉండటం లేదు. తరుచుగా హైదరాబాద్ పరుగెడుతున్నాడు. మంత్రులనూ, శాసనసభ్యులనూ కలుస్తున్నాడు.

చివరకు రెండో సోమవారం లక్షపత్రి పూజకు అనువన్నారు అందరూ.

అంతే! భారీఎత్తున సన్నాహాలు మొదలుపెట్టారు కామరాజు.

ప్రతి నిముషం, ప్రతిక్షణం—ఆ పనికే ఖర్చు పెడుతున్నాడు.

మార్తాండ శాస్త్రిగారికి గానీ—ఆయన కొడుకులకు గానీ ఒక్క నిముషం ఊపిరి తీసుకోవటానికి కూడా ఖాళీ దొరకటం లేదు.

శంకరాన్ని ఊళ్ళో అభిషేకాలకూ, పూజలకూ నియమించి, గుళ్ళో జరిగే పూజలనూ, అభిషేకాలనూ చూడమని ప్రహ్లాదానికి చెప్పారు శాస్త్రిగారు. తను స్వయంగా కామరాజుగారి పనిమీద ఉండిపోయారు.

ఉదయం మూడు గంటలకు లేస్తే రాత్రి ఏ పదకొండు గంటలకో గాని ఇల్లు చేరుకోవటంలేదు తండ్రీ కొడుకులు.

కానీ, ఆ శ్రమలో వారికి తృప్తి ఉంది. భక్తీ—ముక్తీ రెండూ లభిస్తాయి.

సోమవారం—కామరాజుగారి లక్షపత్రి పూజ జరగాల్సిన సోమవారం—సరిగ్గా నాలుగు రోజులు ఉంది.

ఊరు ఊరంతా పందిళ్ళు వేశారు.

రాత్రులు హరికథ—బుర్రకథ వంటి కాలక్షేపాలు మొదలయ్యాయి.

రాబోయే నాయకులకు పెద్దగా స్వాగతం ఏర్పాటు చేస్తున్నారు.

కామరాజు ప్రతి చిన్న విషయానికీ మార్తాండ శాస్త్రితో సంప్రదిస్తున్నారు.

ఎద్దడి తట్టుకోలేక శాస్త్రిగారు సత్యనారాయణని కూడా తీసుకువచ్చారు. సత్యనారాయణ వచ్చాక పని పెరిగిందే గాని, తగ్గలేదు.

మారేడు పత్రి వచ్చేసింది.

కామరాజు ఇంటి సావిట్లో పత్రిని దగ్గరుండి ఆరబెట్టించారు శాస్త్రిగారు.

కామరాజు భార్య లక్ష కుంకుమ పూజ చేస్తానంది. ఆమెతో పాటు పూజ చేస్తామంటూ మంత్రుల, ఇంకా పెద్దవాళ్ళ భార్యల నుంచి కబుర్లందాయి. ఆ తతంగాన్ని శంకరానికి అప్పచెప్పారు శాస్త్రిగారు.

కామరాజు వదినగారు లక్షవత్తి నోము నోచుకుంటానంది. దానికి సత్యనారాయణను అప్పచెప్పారు.

లక్షపత్రి పూజకు శాస్త్రిగారూ, ప్రహ్లాదం మిగిలిపోయారు.

మర్నాడు సోమవారం అనగా పక్క ఊరినుంచి కబురొచ్చింది శాస్త్రిగారికి అంతే! ఆయనకు గుండె ఆగిపోయినంత పనయింది. ఒళ్ళంతా చెమట పట్టేసింది. వెన్నులోంచి సన్నగా చలి మొదలయ్యింది.

అన్నేళ్ళ జీవితంలో శాస్త్రిగారు అంతలా కుదేలు పడిపోవటం అదే మొదటిసారి. ఎంతటి కష్టాన్నయినా సునాయాసంగా ఎదుర్కోగల దిట్ట శాస్త్రిగారు. మిన్ను విరిగి మీద పడ్డా చలించరు. మేరు పర్వతంలాటివారు. అలాటి వ్యక్తి ఈరోజు దిగాలు పడిపోయారు.

కారణం. చాలా సహజమయినదే!

మార్తాండ శాస్త్రి మేనమామ సమయం చూసుకుని గుటుక్కుమన్నాడు.

"అయ్యా! మా ఇంట్లో సూతకం" అంటే ఊరుకోడు కామరాజు. అందులోనూ ముందే చెప్పాడు.

కామరాజు సంగతి తెలియనివాళ్ళు ఆ ఊరి మొత్తానికి ఎవరూ లేరు.

మంచిగా ఉంటే ప్రాణం ఇస్తాడు. లేకపోతే ప్రాణం తీస్తాడు. చండశాసనుడు. చెప్పింది అర్థం చేసుకోలేడు. అందులోనూ భారీఎత్తున కార్యక్రమం తలపెట్టాడు. అగ్గిమీద గుగ్గిలం అయిపోతాడు. ఇలాంటిది వస్తే తను తట్టుకోలేనని—ముందుగానే ఎవరినయినా చూసుకోమని చెప్పాడు. తనే అక్కరలేదని చెప్పాడు.

"ఎందుకు నాన్నా మీరు అంత కంగారు పడతారు. బావగారు ఉన్నారు కదా!" అన్నాడు శంకరం.

"మనకి పక్షిణీ మాత్రమే. సత్యానికి పూర్తి మైల." అన్నారు నిస్పృహతో శాస్త్రిగారు.

రాత్రంతా సైకిళ్ళు వేసుకుని ఊరు ఊరంతా తిరిగారు.

చుట్టుపక్కల ఊళ్ళకు కూడా వెళ్ళి చూశారు. ఫలితం శూన్యం. చిన్న మంత్రం ముక్క వచ్చిన వాడెవడూ కూడా ఖాళీగా లేరు. కార్తీకం ఎద్దడి అటువంటిది. గణపతి పూజతో సరిపెట్టుకున్న గణపతిశాస్త్రి కూడా పదిమంది అసిస్టెంట్లను పోగేసి ఆ నాలుగు రోజుల్లోనూ హెడ్ పురోహితుడయిపోయాడు.

చేసేది లేక ఉసూరంటూ ఇంటికి తిరిగొచ్చారు.

> "ఒక ఏడాదిలోగా స్వరాజ్యం వచ్చినట్లయితే బ్రిటన్ ఏం చేస్తుంది" అని ఒకప్పుడు 'టైమ్స్ ఆఫ్ ఇండియా' ప్రతినిధి బాపూజీని అడిగారు. దానికి జవాబుగా బాపూ అన్నారు—"సింహం మేకతో కలిసి పడుకొంటుంది" అని.
>
> -వి. వి. రమణ

అప్పటికే నాలుగుసార్లు శాస్త్రిగారి గురించి కామరాజు కబురు పెట్టారు.

చేసేదిలేక నీరసంగా కుర్చీలో కూలబడ్డారు శాస్త్రిగారు.

అంతలో గుమ్మం దగ్గర చప్పుడయింది.

"కాత్యాయనీ" అన్నది పార్వతమ్మ.

"అల్లుడు రాలేదా?" అడిగారు శాస్త్రిగారు.

"వచ్చారు నాన్న—కామరాజుగారి అల్లుడు కామరాజుగారికి ఏదో కబురు చెప్పమన్నాడు. ఆ కబురు చెప్పటానికి కామరాజుగారి ఇంటికి వెళ్ళారు."

కాత్యాయని పక్క గదిలోకి వెళ్ళింది.

జరిగింది తెలుసుకుని చాలా బాధపడింది.

మార్తాండశాస్త్రిగారు కళ్ళు మూసుకుని కూర్చున్నారు.

ఎవరూ ఆయన్ని పలకరించే ధైర్యం చేయలేదు.

అదే ఆయన చెప్పినట్లు వినినట్లయితే ఈరోజు ఈ బాధ ఉండి ఉండేది కాదు.

ఆ ఇంట్లో నిశ్శబ్దం తాండవిస్తోంది.

అంతలో సూర్యం వచ్చాడు.

ఇంట్లో అందరూ మౌనంగా కూర్చోవటం చూశాడు. జరగకూడనిది ఏదో జరిగిందని గ్రహించాడు. "ఏం జరిగింది?" అని అడిగాడు.

ప్రహ్లాదం అతనికి జరిగిన విషయాన్ని పూసగుచ్చినట్లు చెప్పాడు.

అంతా విని "దీని కింత కంగారు ఎందుకు?" అన్నాడు సూర్యం.

"నీకు తెలియదు బాబూ! కామరాజు చండశాసనుడు" అన్నారు శాస్త్రిగారు.

"పూజ నేను చేయిస్తాను" అన్నాడు సూర్యం.

అంతే! ఆ ఇంట్లో ఈ మాట బాంబులా పేలింది. అందరూ అతన్ని ఆశ్చర్యంగా చూశారు.

వాళ్ళ కంగారూ, ఆశ్చర్యం చూశాడు సూర్యం.

"నేనూ స్మార్తం చెప్పుకున్నాను. ఒక్కడినే కొడుకుని కదా! కులవృత్తి నాన్నతోనే అంతం అయిపోవటానికి ఇష్టంలేక నాకు కూడా ట్రైనింగ్ ఇచ్చారు. ఉద్యోగం లేకముందు నాన్నగారితో నేను పౌరోహిత్యానికి వెళుతూండేవాణ్ణి. ఉద్యోగం దొరికేక తీరికలేక మానుకున్నాను" అన్నాడు.

గండం గట్టెక్కినందుకు సంతోషపడాలో, మళ్ళీ పురోహితుడే దొరికినందుకు ఏడవాలో అర్థం కాలేదు పార్వతమ్మకు.

"పౌరోహిత్యం వస్తే వచ్చు—పంచే, పిలకా లేవు—పాంటూ, షర్టూ" అంటూ సరిపెట్టుకుంది కాత్యాయని.

శాస్త్రిగారి మొహంలో తేరిపి—

ఆయన మొహంలో వెయ్యి వేకువలు వెలుగుతున్నాయి.

మనం కులవృత్తిని కాదనుకున్నా అది మనను వదలదు.

ఆ సమయంలో ఆయనకు గీతలోని శ్లోకం స్ఫురించింది.

"స్వభావజేన కౌన్తేయ నిబద్ధః స్వేన కర్మణా
కర్తుం నేచ్ఛసి యన్మోహాత్కరిష్యస్య వశోపితత్."

ఎవరైనా దేవదేవుని నిర్దేశాన్ననుసరించి పని చేయడానికి అంగీకరించకపోతే వారు తమ గుణాలచేతనే పని చేసే విధంగా నిర్బంధించబడతారు. కానీ, వారి స్వభావంవల్ల, పుట్టిన కర్మచేత నియుక్తులై తప్పక పని చేస్తారు.